★ 81 ★

## మెదడుకు మేత వెయ్యండి!

బాలకవి పెనుమత్స [illegible]

సరియైన సమాధానము :—

" అయన వచ్చారు ! " అను వాక్యంపై ప్రభాకరం వేసిన

ప్రశ్నలు·— 1. ఎవరాయన ?
2. ఎక్కడినుంచి వచ్చారు ?
3. ఎక్కడకు వచ్చారు ?
4. ఎవరింటికి వచ్చారు ?
5. ఎప్పుడు వచ్చారు ?
6. ఎంతవేళకు వచ్చారు ?
7 ఎందఱితో వచ్చారు ?
8. ఎందునిమిత్తం వచ్చారు ?
9. ఎలాగు వచ్చారు ?

శశిరేఖ చెప్పిన జవాబు:—"ఆయన మీరే!" అన్నది.

వచ్చే సంచికలో మఱో చక్కని సమస్య.

— రచయిత.

—: సమాధానకర్తల పేర్లు :—

| | | | |
|---|---|---|---|
| ముత్య సూర్యనారాయణ | తుమ్మపాలెం | ఆకిని అప్పారావు | ,, |
| ,, సూర్యకాంతం | ,, | శ్రీరామదాసు భాస్కరరావు | బిలాసపూరు |
| కె. వి. మూర్తి | రాయగడ | గాదె శేషగిరిరావు | ,, |
| వుప్పాల ముత్యాలు | పెంట శ్రీరాంపురం | సియ్యాద్రి గురుమూర్తి | ఖరగ్‌పూర్ |

# ఒకనాటిరాత్రి ★

రచన :
నందివాడ కామేశ్వరరావు

ప్రతీవాళ్లకి యేదో ఒక అలవాట్లు వుంటాయి. అందులోను పగలల్ల కష్టపడి పనిచేసేవారికి యీ అలవాటు మరీ లావుగా వుంటాయి. పగలు మనము ఆచరించే పనుల్లోనే కొన్నికొన్ని విషయాలు రాత్రి స్వప్నలోకములో పలవరిస్తూవుంటాము. యీ పలవరింతలు పిల్లలలోను, ముసలివారిలోను విపతరీముగా వుంటాయి. మా పెద్దమ్మాయి పూరిమీద అడుకొనివచ్చి రాత్రి నిద్దట్లో 'అయితే మరి నీజట్టు వుండనుపోవే' అంటుంది. మా రెండోఅమ్మాయి గుర్రుపెట్టి బుసకొట్టూ నిద్రపోతుంది. గుర్రుపెట్టినవాళ్లనిచూస్తే నాకు ఒళ్లుమంట. యేమంటారా! గుర్రుపెట్టి నిద్రపోతూ వుంటే యింట్లో అంతా పడుకున్నారు కాబోలు అని యేదొంగేనా లోపున దూరుతాడేమోనని భయం. మా నాన్నగారి పలవరింత అంతా తిండిగోల. 'ఎన్నిసార్లు యిత్తడిగిన్నెలో పులుసు పెట్టొద్దన్నా మానరువీళ్ళు. కిలమరిపోయి కక్కులొస్తాయి' అని ఒక్క కేక వేస్తారు. మా అవిడసంగతి మరీ విడ్డూరంగా వుంటుంది. యీమధ్యనే జరిగింది. చంటిపిల్ల వుయ్యాల్లో పడుకుంటేను, జో! పిల్లీ, పడుకోవెముండ, అబ్బబ్బ! నిశిరాత్రి అయిన నిద్దర రాదర్రా అంటూ నన్ను జోకొట్టేస్తోంది.

'ఏమె! యెందుకు లేపుతున్నావు?,

'అయ్యో! మీరా! కొండచలవలాగ పలకరేం! పిల్ల అనుకున్నాను. యేం ముద్దు....' అంటూ వెనక్కు తిరిగిపోయింది.

ఇంతకీ అందరిసంగతీ చెప్పేను నా సంగతో....అవి నేను పోస్టాఫీసులో సార్టింగు గుమాస్తాగా ప్రవేశించిన రోజులు. మా పోష్టుమేష్టరుగారు విలేజి సార్టింగులిష్టుయిచ్చి వూళ్ళ పేర్లన్నీ వల్లించుకోవోయి; బ్రాంచిలో వుత్తరాల సార్టింగుకి వుపయోగిస్తుంది అన్నారు. వారి అజ్ఞప్రకారము అలిస్టు స్వీకరించి రోజు వల్లెవేసుకునేవాడిని.

ఒకనాడు నేను 'చల్లపేట జక్కువ' అని నల్లించుకుంటున్నాను. యింతలో మాపిల్లవచ్చి నాన్న యిది బస్సుకాదు, అదేమిటి బస్సుకండక్టరులాగ కేకలు వేస్తున్నావు అంది నవ్వుతూ....

ఆరోజు సోమవారం అవడంచేత పోష్టాఫీసులో పని చాలాజోరుగావుంది. యెలాగో సాయంత్రము అయిదోగంటకి పని ముగించుకొని యింటికిచేరేను. భోజనాలవేళ అయేవరకురేడియో వేసుకుంటూ కూర్చున్నా, యేడోగంటకల్లా యింత కందిపొడి అన్నం కడుపులో పడేసుకుని మంచముమీద నడుము వాల్చేను. పగలల్లా అలసిపోయి వుండుటచేత ఒక అరగంటలోనే మంచి నిద్దరపట్టేసింది. మా అవిడ ఎప్పుడొచ్చి పక్కను పడుకుందో! మెత్తమెత్తగా తగుల్తూవుంటే తలగడాకాబోలు అని, ఊ....అంటూ ముసుగుపెట్టేసాను. మరి అలోకంలో చల్లపేటజక్కువ, చల్లపేట జక్కువ అంటున్నా. 'చల్లపేట యేమిటండీ! మీ ముఖం! యిది పందిర మంచం! పోష్టాఫీసుకాదు' అంటోంది మా అవిడ అబ్బబ్బ! జక్కువతరువాత జయితోయి, యెన్నిసార్లు చెప్పను అంటున్నా మాసార్టింగు పోష్టుమేనుతో.

!ఫోష్టుమేను కాడండీ! మీభార్య!'

'ఉత్తరాలమీద ముద్దర్లు సరిగా గుద్దండోయి' అంటూ పొడుం డబ్బాతో గుద్దేస్తున్నాను.

ఆ! ఆ! అమ్మో! అమ్మో! గుద్దెయ్యకండీ! నేనునేను అంటూ బొబ్బలెట్టింది మా అవిడ.

'ఏమిటే కేకలు! అంటూ వులిక్కపడి లేచేను.'

'అబ్బా! యేమిటండీ! అంత గట్టిగా గుద్దేసారు?'

'అయ్యో పాపం! యివ్వాళ ఆఫీసులో బుర్ర వేడెక్కిపోయిందే! అనిద్ర మత్తులో ఒళ్ళుతెలియలేదు.'

'బాగుందండి! ఆవేడి నామీదా!'

పొరపాటు క్షమించు. స్వప్నలోకములో ఆనందం, అహంకారముకూడా వుంటూవుంటుంది. నీ మెత్తనిగుండెలు యెంతబాధపడ్డాయో! అంటూ దగ్గర తీసుకున్నాను.

★